

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ,
మహబూబాబాద్, జయశంకర్
భూపాలపల్లి, ములుగు

గురువారం | 15 | మే | 2025 | పేజీలు : 17




## సరస్వతీ పుష్కరాలు

# నేడే అంకురార్పణ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పుష్కరాల ప్రారంభోత్సవం
- వివిధ రాష్ట్రాల నుండి తరలిరానున్న పీఠాధిపతులు
- సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం
- భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగం
- జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షణ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి /కాళేశ్వరం మే14 మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన త్రివేణి సంగమ కాళేశ్వర పుణ్యక్షేత్రం సరస్వతి పుష్కరాలకు నేడు అంకురార్పణ జరగనుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పుష్కర ఘట్టం ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు గురువారం నుండి 26 వరకు 12

మిగతా 2లో..

## ఓరుగల్లులో... విరబూసిన

# అందం



- సాంప్రదాయంగా చీరలు కట్టి.... నుదటన తిలకం దిద్ది
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆట పాట
- కార్యక్రమంలో పాల్గొన్న సుందరీమణులు
- బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసిన సుందరీమణులు
- భారతీయ సాంప్రదాయ చీర కట్టులో వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట సందర్శన
- సాంప్రదాయ బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో సుందరీమణులకు ఆత్మీయ స్వాగతం
- వివిధ దేశాల సుందరీమణుల రాకతో ప్రత్యేక సందడి



### ఓరుగల్లు దర్పం... విశ్వ సుందరి మురిపెం





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 14, మేజర్ న్యూస్, ఓరుగల్లులో అందాల భామలు సందడి చేశారు. మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విశ్వసుందరీ పోటీదారులు బుధవారం సాయంత్రం మిగతా 2లో..

## రామప్ప దేవాలయానికి చేరుకున్న

# ప్రపంచ సుందరీమణులు

- అపూర్వ ఘనస్వాగతం పలికిన ములుగు జిల్లా యంత్రాంగం
- గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం

4 లో



సూర్య






# సరస్వతీ పుష్కరాలు... నేడే అంకురార్పణ

మొదటి పేజీ తరువాయి..

రోజులపాటు జరిగే పుష్కరాలకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం చేతుల మీదుగా సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. వివిధ రాష్ట్రాల నుండి సరస్వతి పుష్కరాలలో పుణ్యస్నాన ఆచరించేందుకు భక్తులు తరలిరానుండడంతో ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది.తెలంగాణా లో తొలి సరస్వతి పుష్కరాలు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సుమారు 25 కోట్లు నుంచి 37 కోట్ల ఖర్చు తో పుష్కరాల పనులు ప్రారంభించగా ఐటి మంత్రి శ్రీదర్ బాబు సొంత నియోజకవర్గం కాళేశ్వరం లో ఈ మహా పుష్కరాల కార్యక్రమం జరుగుతున్న తరుణంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ,శ్రీదర్ బాబు సతీమణి తెలంగాణ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ కమిషనర్ వెంకట్రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ అదనపు కలెక్టర్లు అశోక్,విజయలక్ష్మి, జిల్లా యంత్రాంగం తో కలిసి పుష్కరాల పనులను ఛాలెంజ్ గా తీసుకున్నారు .వేకువ జామున సరస్వతీ నది పుష్కర స్నానాలు మొదలుకొని దర్శనం ,విఐపి దర్శనాలు,పూజలుహోమాలు ,అన్నదానం ,పీఠాధిపతులచే గోదావరి,ప్రాణహిత,భూగర్భ సరస్వతి సంఘమంల ప్రాముఖ్యత ఉపన్యాసాలు, ప్రవచనాలు,గరికపాటి చురకలు,చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు,ఇంకా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు.జాతరలో మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లువైద్యం సదుపాయాలు కల్పించారు సరస్వతీ తోరణం,వివిఐపి ఘాట్, టెంట్



సిటీ,తాత్కాలిక రహదారు,మరుగుదొడ్లు స్నానఘాట్లు,పారిశుద్ద్యం,వైద్య లైటింగ్ ఏర్పాట్లు,చలువ పందిళ్లు, బస్ స్టాండ్,గోదావరి హారతి కోసం ప్రత్యేక ఘాట్ లతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకొసం టోల్ ఫ్రీ నంబర్,పుష్కరాల వివరాలతో కూడిన ప్రత్యేక యాప్ కూడా తయారు చేశారు.

# ఓరగల్లు లో... విరబూసిన అందం

మొదటి పేజీ తరువాయి..

ఓరుగల్లులో మెరిశారు. వరంగల్ లోని చారిత్రకక వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట ను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం హనుమకొండ కు చేరుకున్నారు. హనుకొండ లోని హోటల్ హరిత కాకతీయ కు చేరుకున్న సుందరీమణులకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావిణ్య , డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సులో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీమణులు హనుమకొండ లోని టూరిజం హోటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4.35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారి పై పూలు చల్లి హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. హరిత కాకతీయ వద్ద మహిళలతో కలిసి సుందరీమణులు బతుకమ్మ ఆటపాట కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.

### సాంప్రదాయంగా చీరలు కట్టి... సుదుటన తిలకం దిద్ది....

హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్ , బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటేమాల, హైతీ, హోండూరస్ , మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరినామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు సుందరీమణులు నృత్యాలు చేశారు. సాంప్రదాయంగా చీరలు కట్టి... నుదుట తిలకం దిద్ది సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలు దేరారు. వేయిస్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు.

### సుందరీమణులకు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికిన...

ఆలయం ప్రవేశం మార్గం ద్వారా సుందరీమణులకు పుష్ప గుచ్చాలతో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎండి డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని సుందరీమణులు పరిశీలించారు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్ర ను గైడ్ వివరించారు. అనంతరం సాంప్రదాయ ప్రకారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తాంబాలంలో చెంబులో ఉన్న నీళ్లతో సుందరీమణులు కాళ్ల ను కడుక్కున్నారు. ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్ లో సుందరీమణులు పాల్గొన్నారు.





### రుద్రేశ్వర స్వామికి అభిషేకం...

ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు. ప్రదక్షిణ అనంతరం ఆలయంలో రుద్రేశ్వ ర స్వామికి అభిషేకం చేశారు.అనంతరం



వేద పండితులు సుందరీమణులకు ఆశీర్వచనాలు అందచేశారు. వేద పండితులు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వేయి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం వరంగల్ కోటకు సుందరీమణులు బయలు దేరి వెళ్లారు.







## నష్టపోయిన వడ్ల రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



ఏటూరునాగారం. మే 14మేజర్ న్యూస్ సూర్య: ఎటూర్ నాగారం మండల లోని గోగుపెల్లి గ్రామంలో రైతు కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పళ్ళ బుచ్చయ్య బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు మంగళవారం రోజున కురిసిన అకాల వర్షానికీ గ్రామాలలో చాలా పెద్ద ఎత్తున వరి నష్టం జరిగినది.దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు వారి యొక్క తడిసిన వడ్లను కొనుగోలు చేసి మరియు నష్టపరిహారం చెల్లవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే బిజెపి పార్టీ రైతుల సమస్యలపై ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా నాయకులు ఎర్రళ్ల ఎల్లయ్య,మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కందడి ఎలేందర్, మండల కార్యదర్శి నరాల రవి, మండల నాయకులు దుర్గం దుర్గారావు,గోగుపల్లి బూత్ అధ్యక్షులు వెంకన్న,మాజీ బూత్ అధ్యక్షులు రమేష్, బెల్లం నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా ఎలుకుర్తి హవేలీ పల్లె ప్రకృతి వనం

### ఆడుకుంటున్న పిల్లలు, సేద తీరుతున్న వృద్ధులు




గీసుగొండ మే 14 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ పల్లె ప్రకృతి వనం ఆహ్లాదకరంగా ఉండటంతో చిన్నారులు ఆటల పాటలతో సందడి చేస్తున్నారు.ప్రకృతి వనంలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు, కొంత మేర నీడనిచ్చే వాటిని పెంచుతున్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించటంతో పాటు జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు చేసిన ఈ ఆలోచన సత్ఫలితాలనిస్తోంది. తెల్లవారే సరికి పల్లెవాసులు ముఖ్యంగా యువకులు, చిన్నారులు ప్రకృతి వనాల వైపు పరుగులు పెడుతున్నారని, మండలంలోని ఎక్కడ లేనివిధంగా ఎలుకుర్తి హవేలీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేసినట్లు పంచాయతీ కార్యదర్శి కోడెపాక నరేష్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు పై హరీష్ రావు అబద్ధాలు మానుకోవాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట మే 14 మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర ప్రభుత్వం గతంలో కన్నా ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు వెన్ను దన్నుగా నిలుస్తుంటే మాజీ మంత్రి హరీష్ రావు మాత్రం అబద్ధాల ప్రచారం చేస్తున్నారనీ వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు బుధవారం ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాలను ప్రచారం చేస్తూ ఇవే నిజాలుగా ప్రజలను బ్రమింపజేసే ప్రయత్నాలు హరీష్ రావు మానుకోవాల అని సూచించారు. యాసింగ్ సీజన్లో ఇప్పటికే 65 శాతం మేరా ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందనీ గడిచిన రెండేళ్ల యాసింగ్ తో పోలిస్తే 100 శాతం అధికంగా కొనుగోళ్లు ఎలాంటి ఆటంకం కలగకుండా జరుగుతున్నాయాన్నారు. పదేళ్లు అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు పట్టించుకోలేదు కానీ ప్రతి పక్షంలోకి రాగానే రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారనీ విమర్శించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోల్లు జోరుగా జరుగతున్నాయనీ 43 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందనీ 2022 లో ఇదే సమయానికి గత బారాస ప్రభుత్వం 19 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిందనీ దీనికి హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయములో కొనుగోలు కేంద్రాలు లేక పంటలు కొనుగోలు చేయక అనేక మంది రైతులు కల్లాల్లోనే ప్రాణాలు కోల్పోయారనీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డు రకం ధాన్యానికి 2300/- లకు అదే విధంగా సన్నరకం ధాన్యాన్ని 2320/- కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బొనస్సు కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు ఎవ్వరు కూడా ధాళరులకు అమ్ముకుంటాల్లేరనీ మి బారాస ప్రభుత్వం లో దళారుల దందా విచ్చల విడిగా నడిచిందనీ రైతులు రొడ్లఎక్కి ధర్నాలు చేసిన విషయం హరీష్ రావు మర్చిపోయారా అని విమర్శించారు. రాష్ట్రములో ఉన్న 90 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పై మూడు వేల కోట్ల రూపాయల భారం పడుతుందనీ అయినప్పటికి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలోనే 43 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయల తో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గత పది సంవత్సరాలు రైతులకు ఒక్క లక్ష రూపాయలు రుణమాఫీ చెయ్యన్ని చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగు చేసే సన్నా,చిన్న కారు రైతులకు మాత్రమే రైతు భరోసా ఇస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన మాదిరిగా గుట్టలకు, బొల్లకు, కంచేలకు, వెంచర్లకు, తోటలకు, రియాల్టర్లకు రైతు భరోసా ఇవ్వటం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారనీ బారాస పగటి వేషలు ప్రజలు నమ్మే స్థితిలో లేరనీ రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నేతలకు లేదన్నారు.



## తెలుగుదనం.. ఉట్టిపడేలా...

### పట్టుచీరలలో మెరిసిన ప్రపంచ సుందరీమణులు

ములుగు, సూర్య ప్రతినిధి మే 14 (మేజర్ న్యూస్): పట్టుచీర, పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయాన్ని ప్రపంచ సుందరిమణులు బుధవారం సందర్శించారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న ప్రపంచ అందగత్తెలు ఆలయానికి సంబంధించిన చిత్రాలను తమ సెల్ఫోన్లో బంధించుకున్నారు రామప్ప ఆలయ నిర్మాణ శైలికి మంత్రముగ్ధులయ్యారు. నెత్తిన తిలకం చీరకట్టుతో సుందరిమణుల అలంకరణ వారికి మరింత అందాన్ని తీసుకువచ్చింది.




## ఆద్యంతం నిఘా నీడలో కొనసాగిన విశ్వసుందరిమణుల పర్యటన

### అడుగడుగునా పోలీస్ బందోబస్తు

### మిస్ వరల్డ్ బృందం పర్యటన విజయవంతం కావడంతో ఊపిరి పీల్చుకున్న అధికార ఘనం



ములుగు, సూర్యప్రతినిధి మే 14 (మేజర్ న్యూస్): విశ్వ సుందరిమణుల జిల్లా పర్యటన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీంతో గత 30 రోజుల పకడ్బందీ ప్రణాళిక.. రోజువారి సమీక్షలు.. మిస్ వరల్డ్ బృందం పర్యటన విజయవంతం కోసం జిల్లా అధికార యంత్రాంగం శక్తి వంచన లేకుండా కృషి చేసింది. దేశ, దేశాల నుండి రామప్ప ఆలయాన్ని సందర్శించేందుకు విశ్వసుందరీమల పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ శబరిష్, గత 30 రోజులుగా తీవ్రంగా శ్రమించారు. విదేశీ సుందరీమణులకు ఎలాంటి ఆటంకం, లోటుపాటు లేకుండా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని విశ్వ వ్యాప్త ప్రచారం నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మంత్రి సీతక్క ఆదేశాల మేరకు విశేషంగా కృషి చేశారు. బుధవారం సాయంత్రం రామప్ప ఆలయానికి చేరుకున్న 35 మంది సుందరీమణులు రామప్పలయంలో సుమారు 6 గంటల పాటు సమయాన్ని కేటాయించారు. రామప్ప శిల్ప సంపదను చూసి ముగ్ధులయ్యారు. విశ్వ సుందరీమణుల పర్యటన నేపథ్యంలో పోలీసులు అడుగడుగున భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగం కృషి వల్ల మిస్ వరల్ బృందం పర్యటన విజయవంతంగా, సజావుగా సాగడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పిలుచుకున్నారు.



# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**ప్రభుత్వం అధికారులు ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు**

**ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**

**తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చిన మంత్రి సీతక్క**





ఏటూరునాగారం. మే 14.మేజర్ న్యూస్ సూర్య.ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణనీటి సరఫరా శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూతడిసిన ధాన్యాన్నీ కూడా ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుందని రైతులు కష్టం చేసి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసి ముద్ద కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందనిపంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వంమే చెల్లిస్తుందనినేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొను గోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఏటూరునాగారం బ్లాక్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, మండల నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రి రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు**

**కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో పటిష్ట భద్రత**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 15 మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టను న్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయానికి చేరుకున్న ప్రపంచ సుందరీమణులు

**అపూర్వ ఘనస్వాగతం పలికిన ములుగు జిల్లా యంత్రాంగం**

**గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం**






వెంకటాపూర్(రామప్ప) మే 14 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయానికి ప్రపంచ సుందరీమణులు చేరుకున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా అధికా రులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీ మహిళలకు ఘన స్వాగతం పలికారు.గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పురాతన ఆలయం రామప్ప దేవాలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.అనంతరం జరిగే నృత్య ప్రదర్శనలను తిలకించారు.కాగా బుధవారం రామప్పకు భక్తులు రాకుండా పోలీసులు నిలిపి వేశారు. సుందరీమణులు రాక కోసం బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు

# చరిత్రకు నిలువెత్తు నిదర్శనం ఓరుగల్లు

**రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ఖిలా వరంగల్ ను సందర్శించిన వివిధ దేశాల సుందరీమణుల పోటీదారుల బృందం**

**కాకతీయ కళాతోరణం వద్ద ఫోటోలు దిగిన సుందరీమణులు**

**కాకతీయ చారిత్రక కట్టడాలను తిలకించి, సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన సుందరిమణులు**

**ప్రపంచ సుందరీమణుల పోటీదారులకు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సి పి సన్ ప్రీత్ సింగ్**

**హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కూడా ఛైర్మన్ ఇనగాల స్థానిక ప్రజాప్రతినిధులు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 14, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు.. చరిత్రకు నిలువెత్తు నిదర్శనం ఓరుగల్లు అని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ రాజధాని హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీమణుల పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన 22 మంది సుందరీమణుల బృందం బుధవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ను సందర్శించారు. ప్రపంచ సుందరీమణులకు వరంగల్ జిల్లా యంత్రాంగం ఘనంగా ఆతిథ్యమిచ్చింది.జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య నేతృత్వంలో హరిత కాకతీయలో వారికి జిల్లాల యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికింది. వేయి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం సుందరీమణుల బృందం ఖిలా వరంగల్ కు చేరుకొని, కోటలో ఏర్పాటు చేసిన ఫ్లియా మార్కెట్ ను సందర్శించి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత కాలంకారి దర్రీస్, జిఐ ట్యాగ్ పొందిన చపాట మిర్చి, పసుపు ల ప్రత్యేకతల గురించి అధికారులు వారికి వివరించారు.కాకతీయ సామ్రాజ్య కళా వైభవానికి, శిల్పకళ నైపుణ్యానికి, నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఖిలా వరంగల్ కోటను కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటను అద్భుత నిర్మాణాలతో తీర్చిదిద్దిన తీరును, కోటలోని మూడు వృత్తాకార పొరలు భారీ రాతి ద్వారాలు పరిశీలించిన సుందరీమణులు ఫోటోలు దిగారు. కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటలో అద్భుత నిర్మాణాలు, చరిత్ర, స్వయంభూ శివాలయం వంటి కాకతీయుల నిర్మాణాలు, ప్రాముఖ్యత లను సౌండ్ అండ్ లైట్ ద్వారా ప్రదర్శిస్తూ వివరించిన తీరును సుందరీమణులు తిలకించారు. అనంతరం యుద్ధ సమయంలో కాకతీయులు నిర్వహించే కళాకారులు ప్రదర్శించిన పేరిణి శివతాండవం నృత్య రూపకం, రాణి రుద్రమ నృత్య రూపకాలు ప్రపంచ సుందరీమణులను మంత్రముగ్ధుల్ని చేశాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు.. చరిత్రకు నిలువెత్తు నిదర్శనమైన ఓరుగల్లు చారిత్రాత్మక నగరానికి వివిధ దేశాల సుందరిమణులకు స్వాగతం, సుస్వాగతం అన్నారు. మిస్ వరల్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. వరంగల్ భవ్య దివ్య నవ్య నగరంగా పేరు గాంచిందన్నారు. అంతేకాకుండా కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, రమణీయ శిల్ప సౌందర్యం, అద్భుతమై ఆలయాలు..అలరించే రాజస కట్టడాలు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయమని,ఒకటి కాదు రెండూ కాదూ..వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరమన్నారు.త్రినగరిలో కొలువైన త్రికూటాలయం వరంగల్ నగరానికి వన్నె తెచ్చిన కట్టడాలు అనేకమని తెలిపారు. కాకతీయ రాజుల కట్టడాలు నేటికీ ఆనాటి చరిత్రకు నిలువెత్తు నిలబడి ఉన్న సాక్ష్యాలన్నారు.వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం..కాకతీయులు అద్భుత నిర్మాణమని అన్నారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుందని తెలిపారు.







తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచ వ్యాప్తంగా చాటుతోందని తెలిపారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వ సంపద, చారిత్రక ప్రదేశాలు గొప్ప అనుభూతిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నట్లు, త్వరలో మామూనూరు ఎయిర్పోర్ట్ రానున్నదన్నారు. మిస్ వరల్ గ్లోబల్ ఈవెంట్. రాష్ట్ర సాంప్రదాయం పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇది ఒక చక్కటి అవకాశమని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 72వ మిస్వరల్ పోటీలు నిర్వహిస్తున్నదన్నారు. మిస్ వరల్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యత ను ప్రపంచానికి తెలుపడంతో రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఒక 'మల్టీ డైమెన్షనల్ టూరిజం హబ్'గా నిలిపే అవకాశం లభిస్తుందని మంత్రి తెలిపారు. కార్యక్రమం తెలంగాణ ను ప్రపంచ దృష్టిలో నిలిపి, దాని బ్రాండ్ విలువను, ఆకర్షణను పెంచుతుంది. ఈ అంశాలు హైదరాబాద్ను ఒక గ్లోబల్ డెస్టినేషన్గా మార్చడంలో మిస్ వరల్ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అంతర్జాతీయ గుర్తింపు, చారిత్రక ప్రాముఖ్యత మరియు ప్రత్యేకమైన గ్రామీణ నేపథ్యం కారణంగా తెలంగాణ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. మిస్ వరల్ పోటీలలో ప్రధాన ఆకర్షణలలో ఒకటి చేనేత వస్త్రాలని, పోటీ సమయంలో అందరు పోటీదారులు తెలంగాణ చేనేత దుస్తులను ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది, ఇది రాష్ట్ర గొప్ప వస్త్ర సంస్కృతిని సూచిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ రోజు వరంగల్ లో ప్రఖ్యాతిగాంచిన చేనేత కాలంకారి డ్రరిస్, జిఐ పొందిన చపాట మిర్చి, పసుపు వంటి స్టాల్స్ ఫ్లియా మార్కెట్ లో ఏర్పాటు చేసి వాటి ప్రాచుర్యం గురించి మిస్ వరల్ కంటెస్టెంట్స్ కు వివరించడం జరిగిందని తెలిపారు. ప్రపంచ సుందరీమణుల పోటీల్లో భాగంగా ఓరుగల్లు సందర్శించిన సుందరిమణులకు వరంగల్ కోటలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే చేతుల మీదుగా వరంగల్ ప్రఖ్యాతిగాంచిన చేనేత కలంకారి డర్టీస్, చపాట మిర్చి, పాకాల, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రూపొందించిన సావనీర్ లో కూడిన బహుమతులను సుందరీమణులకు అందించారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యాసన సామర్ధ్యం పెంపందించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14,మేజర్ న్యూస్ (సూర్య): గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం అనంతరం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు.కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్ కు సరిగా హాజరు కాకపోవడంతో గణితం, ఆంగ్ల బాషా నైపుణ్యత సాధించ లేకపోతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష,గణితం సబ్జకట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు.తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి సత్యనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏసిజి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ బెటాలియన్ లో నూతన కట్టడాలను ఆవిష్కరించిన తెలంగాణ స్పెషల్ పోలీస్ అడిషనల్ డిజిపి



గోవిందరావుపేట, మే 14 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని 5వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ నందు నూతనంగా నిర్మించిన వివిధ భవనాలను తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ బుధవారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బెటాలియన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ఐ లు శోభన్ బాబు, కార్తీక్, సాల్మన్ రాజ్, శ్రీనివాస చారి, రాంప్రసాద్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు



## అకాల వర్షానికి రైతు కొనుగోలు కేంద్రంలో కొట్టుకపోయిన వడ్లు

### అయోమయంలో రైతులు

ఏటూరునాగారం. మే 14. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామంలో అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో కొట్టుకుపోయిన వడ్లు అమ్మడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లు, బస్తాలు వరదలో కొట్టుకుపోవడంతో దిక్కు స్థితిలో అన్నదాతలు సరైన సమయానికి ధాన్యం కొనుగోలు చేసుంటే ఈ నష్టం జరిగేది కాదని.. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల ఆవేదన.

## భూమాత రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా ఉడుముల గురువారెడ్డి



కాటారం, మే 14, మేజర్ సూర్య న్యూస్: భూమాత రైతు సంక్షేమ సంఘం కాటారం మండల అధ్యక్షులుగా జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన ఉడుముల గురువారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు మేకల దశరథం అందజేశారు. ఈ సందర్భంగా ఉడుముల గురువారెడ్డి మాట్లాడుతూ కాటారం మండల అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు మేకల దశరథం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అమర వీరుడు మురళి నాయక్ కు జోహార్లు

### యువ నాయకులు - బోడ హరి నాయక్



గీసుకొండ మే14 మేజర్ న్యూస్ (సూర్య): దేశ రక్షణలో పెనుగొండ నియోజక వర్గం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ మృతి పట్ల గీసుకొండ మండలం హర్జ్యతండాకు చెందిన బోడ హరి నాయక్ విచారం వ్యక్తం చేశారు. వీర సైనికుడు అమరుడు అయి ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బోడ హరి నాయక్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుడు మురళి నాయక్ వీర మరణం పట్ల తెలుగు ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారని,భారత ఆర్మీ వీర జవాన్ అయిన మురళీ నాయక్ కుటుంబ సభ్యులకూ దేవుడూ మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకుంన్నట్లు తెలిపారు.వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియ పరుస్తూ,పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన మురళీ నాయక్ ఈ దేశానికి అందించిన సేవలు మరువలేనివి,యుద్ధ భూమిలో ఒరిగిన మురళీ నాయక్ రక్తం భరత మాత నుదిటిన అద్దిన కస్తూరి తిలకం అన్నారు.భారత మాత ఒడిలో యుద్ధం చేస్తూ ఒరిగిన మన తెలుగు వీర సైనికుడికి జోహార్లూ అని పేర్కొన్నారు.

# భారీ వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి



### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్

ఏటూరునాగారం. మే 14.మేజర్ న్యూస్ సూర్య: ఎటూర్ నాగారం మండలంలోని గోగు పెల్లి లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పరిశీలించా రు.ఈ సందర్భంగా తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ మంగళవారం రోజున కురిసిన భారీ వర్షానికి జీడివాగు ఉప్పొంగి ప్రక్కన ధాన్యం పోసుకున్న సుమారు 50 మంది రైతుల వడ్లు తడిసి ముద్దయినయని ఈసం నారాయణ అనే రైతు మూడు ఎకరాల ధాన్యం కొట్టుకపోయిందని అంతేకాకుండా ఈసం రమేష్ 8 ఎకరాల సన్నధాన్యం తడిసి ముద్దయిందని దాదాపు 50 మంది రైతుల ధాన్యం మొత్తం కూడా తడిసిపోయిందని పేర్కొన్నారు. జిల్లాలో రైతులకు మార్కెట్ సౌకర్యం లేక ఒడ్లు ఆరబోసుకునే అవకాశం లేక రైతులు ఎక్కడ వీలుంటే అక్కడే ఒడ్లు ఆరబోసుకుంటున్నారని పేర్కొన్నారు రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈరోజు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం పడడంతో కళ్ళల్లో ఆరబెట్టుకున్న ఆరబెట్టిన ధాన్యం మొత్తం కూడా తడిసిపోయిందని పేర్కొన్నారు వెంటనే తడిసిన ధాన్యం ప్రభుత్వం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఇప్పటికే రెండుసార్లు కురిసిన వడగండ్ల వరకు రైతులు దెబ్బతిన్నారని వారికి ఈ రోజువరకు కూడా నష్టపరిహారం అందలేదని వెంటనే నష్టపోయిన



రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందని ,సంపన్న రాష్ట్రంలో ఈరోజు రైతులకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, జిల్లాలో తడిచిన ధాన్యం తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వం తరుగు లేకుండా కొనాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వడకాపురం సారయ్య ,ఎండి యాకూబ్, రైతులు తుమ్మల రామ్ రెడ్డి, యానాల నర్సిరెడ్డి, ఈసం నారాయణ ,ఎలుక పెల్లి వేణు ,గోగు పెల్లి రైతులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుంది

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

### కాటమయ్య రక్షణ కవచాలు కిట్స్ పంపిణీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14,మేజర్ న్యూస్ (సూర్య):అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తూ ఉంటుందని వారి సంక్షేమం కోసం అధిక నిధులు పథకాలను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం పూర్తిస్థాయి సబ్సిడీతో అందించే కాటమయ్య రక్షణ కవచం కిట్స్ మహబూబాబాద్ పట్టణంలోనీ మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో





పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబిసి, అగ్రవర్ణాల పేదలు , ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమం పై దృష్టి సాధించి వారికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ నిత్యం వారి తోడుగా ఉంటుందని అన్నారు. గీతా కార్మికులు వృత్తిలో భాగంగా తాటి చెట్లల నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోవడం,అంగవైకల్యం జరగడం తరచూ జరుగుతుందని,అలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఈ కాటమయ్య కిట్లను (100) పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కిట్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, గీతా కార్మికులు సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాం(గ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజల కలలు సాకరమవుతాయి

**కాం(గ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి**


**నూతనచిల్పూర్ మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా**

**వచ్చే మూడేళ్ళలో ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకుంటా**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, మే14,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజల కలలు సాకారమతాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా చిల్పూర్ మండలం గార్లగడ్డ తండా గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున ఫైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు అందులో భాగంగా చిల్పూర్ మండలంపై ప్రత్యేక ప్రేమతో గార్లగడ్డ తండా గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే గ్రామంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు వాళ్ళు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600అడుగులు మించకుండా కట్టుకోవాలని సూచించారు. అప్పుడే బిల్లులు తొందరగా వస్తాయని, 600అడుగుల పైన నిర్మాణం చేస్తే బిల్లు రాక ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. గార్లగడ్డ తండాకుమల్లన్న గండి వల్ల రెండు



పంటలకు సాగు నీరు అందుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాతనే గార్లగడ్డ తండాకు బీటి రోడ్డు మంజూరు అయిందని,ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని, మల్లన్న గండి రిజర్వాయర్ వచ్చిందని, పాఠశాల, గుడి నిర్మాణం చేసుకున్నామని గుర్తు చేశారు. పని చేసే వారిని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని, తాగి తినే వారిని ఎన్నుకుంటే 15ఏళ్లలో ఎం అభివృద్ధి జరిగిందో మీరే చూశారని అన్నారు. గ్రామంలో త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. అదేవిధంగా చిల్పూర్ మండల పరిధిలోని కొత్తపల్లిలో 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గానికి రానన్ని అభివృద్ధి నిధులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తాను తీసుకువచ్చానని అన్నారు. అలాగే తీసుకువచ్చిన నిధులను వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. కొత్తగా ఏర్పాటైన చిల్పూర్ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోనే మండల కార్యాలయాల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. మల్లన్న గండి ఎత్తిపోతల పనులను పూర్తి చేసి వచ్చే జులై వరకు రెండు పంటలకు సాగు నీరు అందిస్తాని వెల్లడించారు. కొత్తపల్లిలో ఈ రోజు 30లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించుకున్నామని, త్వరలోనే మరో 25లక్షల సిసి రోడ్డు పనులకు మంజూరు ఇస్తానని అలాగే స్మశాన వాటిక సిసి రోడ్డు పనులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. వచ్చే 3ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా పని చేస్తానని స్పష్టం చేశారు. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదం, ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, పీఆర్ డి ఈ రాజగోపాల్, హౌసింగ్ డీఈ చంద్ర శేఖర్, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడివో శంకర్,మండలపార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్,పీఏసీస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,డైరెక్టర్ ఉంమ్లా నాయక్, చిల్పూర్ గుట్ట డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి,పేరాల సుధాకర్,వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, మాజీ సర్పంచ్ రూప్లనాయక్, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్,మాజీ ఎంపీటీసీ రవి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, నాయకులు సంజీవ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

## కన్నుల పండుగగా కొనసాగిన

# స్వామివారి కళ్యాణం



నెల్లికుదురుమే 14 మేజర్ న్యూస్(సూర్య): కోరగుట్టపై కొలువై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగాకన్నుల పండుగగా జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ఐలయ్య అన్నారు.బుధవారం మండలంలోని నరసింహుల గూడెం గ్రామకోరగుట్టపైఆలయ ప్రధానఅర్చకులు శఠగోపం లక్ష్మీన ర్సింహచార్యులు బ్రదర్స్ మంత్రోచ్చరణతోఆలయ కమిటీ చైర్మన్ ఐలయ్యదం పతుల చేతుల మీదుగా లక్ష్మీనర్సింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించినట్టుగానే అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణంజరిగిందని స్వామివారి కల్యాణానికిఅధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారని అన్నారు.రేపు జరగబోయే బండ్లు తిరిగే కార్యక్రమానికి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వద్ది నాగరాజు,ఆలయకమిటీ సభ్యులునరేష్,సుధాకర్ మహేష్ పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు సర్వం సిద్ధం

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం,మే 14 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాలకు అంతా సిద్ధమైందని నేటి నుండి కాళేశ్వరంలో 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు



నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





# వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

తాడ్వాయి మే14మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మలను బుధవారం రాష్ట్ర మంత్రి సీతక్క , రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిలు వేరువేరుగా దర్శించుకున్నారు. ముందుగా పూజారులు గిరిజన సంప్రదాయం ప్రకారం డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం అమ్మవార్లకు మంత్రి సీతక్క అన్వేష్ రెడ్డి,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల దేవేందర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలసి ఎత్తుబంగారం , తల్లులకు చీరె సారే,పసుపు కుంకుమ, కొబ్బరీ కాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ ధర,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్,మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### అంకితభావంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 15 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కర విధులు కేటాయయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ 12 రోజులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాళేశ్వరం దేవస్థానంలోని కళ్యాణ మండపంలో విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి కేటాయించిన విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుతున్నామని, అందుకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు లక్షకిపైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన లొకేషన్స్ లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్ల పరిశీలన చేయాలని తెలిపారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి ఆయా శాఖలకు చర్యలు నిమిత్తం సిఫారసు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 15వ తేదీ ఉదయం పుష్కరాలు ప్రారంభమవుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుష్కరాలను ప్రారంభించనున్నారని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ, పుష్కర స్నానం తదుపరి స్వామి వారి దర్శనం, గోదావరి హారతి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారని అనంతరం టెంట్ సిటీ పరిశీలిస్తారని తెలిపారు. కాశీ పండితులతో ప్రత్యేకంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. కుంభమేళా వెళ్లలేని వారు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ డైరెక్టర్ వెంకటరావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరేజ్ .. కాంపాసన్.. కమిట్ మెంట్ తో

# మహిళలు ముందుకు సాగాలి

### రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

### రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరీమణుల బృందం

### అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం



ములుగు, సూర్య ప్రతినిధి మే 14 (మేజర్ న్యూస్): కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వరల్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర, పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య



కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్, సౌండ్ షో ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. మహిళలు ధైర్యవంతులు శక్తివంతులని సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవి నిరూపించారని తెలిపారు. నేడు మంత్రిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత బిడ్డగా ఈ వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉందని, అందం అనేది కేవలం బాహ్యంగా కనిపించేది కాదని, నిజమైన అందం మనసు లోపల ఉంటుందని, ఇతరుల అభివృద్ధి చేయడంలో దాగి ఉంటుందని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. పూర్వీకులైన కాకతీయ రాజులు టెంపుల్ టౌన్స్ , ట్యాంక్ నిర్మాణం చేశారని, అదే విధంగా నేడు మహిళలు కరేజ్, కాంపాసన్, కమిట్ మెంట్ పెంచుకోవాలని, దీని ద్వారా మన వ్యక్తిత్వంతో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరి మనలను డయాస్ మీదికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికే గ్రామ, బ్లాక్ ,మండల అధ్యక్ష పదవులు



**ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను**

**కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు**

**కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ మక్సుద్ అహ్మాద్**





ఆత్మకూరు మే 14, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం అగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గల జి ఆర్ ఎస్ ఫంక్షన హాల్ లో ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు.సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని,ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అద్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ,మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ ,మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగులా సందీప్ కాంగ్రెస్ ,పార్టీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు బరుపట్ల కిరీటి, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు ఎనక తల హంసల్ ముద్ధం సాంబయ్య మందపల్లి ప్రసాద్ మాదాసి శ్రీనివాస్ మాజీ ఎంపిటిసిలు మరియు ముఖ్య కార్యకర్తలు ఎనక తల రవీందర్ ,హరినాథ్, పూర్ణచందర్, నవీర్, రాజు రవి ,పెరుమాండ్ల శివ, దామెర రాజు మహమ్మద్ కాజా మొదలగు ముఖ్య పార్టీ శ్రేణులు కార్యకర్తలు హాజరై నారు.



## జిల్లా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల గోదామును సందర్శించిన ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి....



కేసముద్రం, మే 14 , మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల గోదామును ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి జిల్లా మేనేజర్ కు పలు అంశాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మే 20 తేదీ నుండి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు జిల్లా పాయింటు నుండి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ.. ఇప్పటివరకు మానుకోట జిల్లాకు రావలసిన 319660 పుస్తకాలలో 221880 వచ్చాయని, ఇంకా 97780 పుస్తకాలు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్, జిల్లా పాఠ్యపుస్తకాల పంపిణీ సెంటర్ స్టాఫ్ శరత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీర్వాదం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల మే 14 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలకుంట్ల వెంకన్న - సుజాత దంపతుల కుమారుడు సందీప్ - జ్యోతి ల వివాహ మహోత్సవము బుధవారం కొడకండ్ల మండల కేంద్రంలోని శ్రీ సీతారామ గార్డెన్స్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు పట్టు పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్ చింత రవి మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి శీల తిరుమలేష్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలి

**-వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి**



మహబూబాబాద్ మే 14, మేజర్ న్యూస్ (సూర్య):ఎరువుల డీలర్లు ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదిక కార్యాలయంలో ఇఫ్కో కంపెనీ వారు నిర్వహించిన ఎరువుల డీలర్లకు నానో యూరియా యొక్క ఉపయోగాలను మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి వివరించారు.మండలంలోని ఎరువుల డీలర్లకు ఇఫ్కో కంపెనీ ద్వారా అందజేయబడిన ఈపాస్ మిషన్లను ఉచితంగా పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఇఫ్కో సేల్స్ మేనేజర్ బి. విశాల్, కంపెనీ ఉద్యోగస్తులు బి. వీరన్న మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరమ్ కు కృతజ్ఞతలు

### హక్కులు సాధించుకునేందుకే తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నియామకాలు

### ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల అధ్యక్షులుగా ఎండీ బాబుమియా (చిరు)





ఆత్మకూరు మే 14, మేజర్ న్యూస న(సూర్య):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా కార్యదర్శిఇర్సడ్ల సదానందం మండల అధ్యక్షులుగా ఎండి బాబు మియా (చిరు ) మండల ప్రధానకార్యదర్శిగా దొంకదువ్వ రాజయ్యను నియమించినందుకు ఉద్యమకార్ల రాష్ట్ర ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిచెట్టి గణేష్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతాం ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు.

## కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతుండ్రు

### - ఈటల ను విమర్శించే స్థాయి ఎవరికి లేదు

### - తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో ఈటల పాత్ర చెరిపేయలేనిది

### - తెలంగాణ ఉద్యమం ఈటల ను విమర్శించిన వారు ఎక్కడున్నారో గుర్తు చేసుకోవాలి

### - భూపతి ప్రవీణ్



కమలాపూర్ మే 14 మేజర్ న్యూస్ సూర్య :- ప్రజా సమస్యలపై నిలదీస్తే మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేతలు మతిభ్రమించి విమర్శలు చేస్తున్నారని బిజెపి కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ అన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఈటల రాజేందర్ పదవుల కోసం ఆశపడలేదని ఢిల్లీ పెద్దల దగ్గర కాళ్ళ మీద మోకరిల్లి పదవులు తెచ్చుకోలేదని అలా తెచ్చుకున్న వాళ్లే ఈటల రాజేందర్ పై విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించినప్పుడు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలే తప్ప తిరిగి బూతు పురాణంతో విమర్శలు చేయడం వారి క్రమశిక్షణను తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారెంటీ లతో ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ఎందుకు వైఫల్యం చెందిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజల పక్షాన నిలబడి అసెంబ్లీ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పై యుద్ధం చేసిన గొప్ప నాయకుడు ఈటల రాజేందర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ఇప్పుడు ఈటల పై విమర్శలు చేస్తున్నవారు ఎక్కడ ఉన్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు.

# సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ



కేసముద్రం, మే 14:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో ఈనెల 18న జరిగే సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్,చొప్పరి శేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సంస్కరణ పేరుతో చట్టాలను సవరించి కార్మికుల శ్రమను అప్పనంగా దోచుకు నేందుకు కుట్ర పన్నుతుంద న్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ దానిని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. కేసముద్రంలో జరిగే జిల్లా మహాసభలలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తా మన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని ఐదు ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి హమాలీ కార్మికులతో పాటు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ సారధి రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమ బిక్షపతి హాజరవుతారని తెలిపారు.ఈ మహాసభల ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వడ్డే బోయిన లక్ష్మీ నరసయ్య,రాజబోయిన శ్రీను,నరముల యాకయ్య, బిచ్చు, రాజు, యాకయ్య, రెంటాల వెంకన్న, నగేష్, తాటికాయల యాకయ్య, గణేష్,సాయి పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది....







## కాటమయ్య రక్షణ కవచాల కిట్స్ పంపిణీ....

### డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ మే 14 మేజర్ న్యూస్ (సూర్య)అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తూ ఉంటుందని, వారి సంక్షేమం కోసం అధిక నిధులు, పథకాలను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం పూర్తిస్థాయి సబ్సిడీతో అందించే కాటమయ్య రక్షణ కవచం కిట్ లను మహబూబాబాద్ పట్టణంలోనీ మహబూబాబాద్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబిసి, అగ్రవర్ణాల పేదలు , ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమం పై దృష్టి సాధించి వారికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ నిత్యం వారి తోడుగా ఉంటుందని అన్నారు. గీతా కార్మికులు వృత్తిలో భాగంగా తాటి చెట్లల నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోవడం, అంగవైకల్యం జరగడం తరచూ జరుగుతుందని, అలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో కాటమయ్య కిట్లను (100) పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కిట్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, గీతా కార్మికులు,సంబంధిత విభాగాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడు ఎమ్మెల్యే డాక్టర్ పగడాల ఖాళీ ప్రసాదరావు







ఆత్మకూరు మే 14, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలో నీరుకుళ్ల గ్రామానికి చెందిన కాంబోజ స్వామి మరియు చిమ్మని స్వరూప మరియు పెంచికలపేట గ్రామానికి చెందిన కొలగాని రాకేష్(చింటు) మరియు పెద్దాపురం గ్రామానికి చెందిన సోలంక హరినాథ్ మరియు కక్కర్ల లింగమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా తెలుసుకొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ .పగడాల కాళీ ప్రసాద్ రావు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతికి సంబంధించిన కారణాలు తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బలవంతుల రాజు బయ్యు పైడి సీనియర్ నాయకులు నాయినేని అమరేశ్వరరావు బోల్లపల్లి రాజు గౌడ్ మాజీ ఎంపిటిసి మానగాని శంకర్ రవ్వ శివప్రసాద్ పీసాల సాంబయ్య దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ముద్దెర గోపాల్ వజ్ర రవికుమార్ బూత్ అధ్యక్షులు గుండెబోయిన అజయ్ అల్లే మహేందర్ ఇల్లసరపు రత్నాకర్ కొలగాని సుధాకర్ బత్తిని వీరస్వామి వేముల సురేష్ లకిడె నాగరాజు బొల్లికొండ వెంకటేశ్వర్లు మంగ మల్లికార్జున్ పెద్ది వెంకన్న కొలగాని రాజేందర్ చెంచు రవి కనుగుల రామ్మోహన్ నామాని ఐలయ్య కొలగాని శ్రీనివాస్ చిమ్మని రమేష్ చిమ్మని అనిల్ మొదలగు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలలో “చేతివాటం” ధాన్యపు కుప్పలతో రైతుల తిప్పలు









**-కాంటాలు గాక,, లారీలు రాక,, నానా అవస్థలు పడుతున్న రైతులు,**

**-ముందు పోసినయి వెనుకకు, వెనక పోసినయి ముందుకు,**

**-ఒకవైపు ఎండలు, మరోవైపు వానలు,**

**-నమోదు రిజిస్టర్ ను అనుసరించని సిబ్బంది,**

**-ఆందోళనకు గురవుతున్న రైతన్నలు,**

**-కరువైన అధికారుల పర్యవేక్షణ,,,**

పెద్దవంగర, మే 14, (సూర్య న్యూస్)రైతన్నలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టం చేసి పంట పండించడం ఒక ఎత్తు అయితే, పండించిన పంటను అమ్మడం మరొక ఎత్తుగా మారిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దవంగర మండలంలోని ప్రభుత్వం తరఫున ప్రతి గ్రామంలో ఐకెపి, సొసైటీ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడంతో ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముతున్నారు. అధికారికంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై దాదాపు 30 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు పావుల వంతు ధాన్యం కూడా కాంటాలు కాలేదంటే ఎంత ఆగమ్య గోచరంగా కొనుగోలు కేంద్రాల పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు.

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా,,,**

ప్రభుత్వాలు రైతన్నను రాజు చేయాలనే లక్ష్యంతో మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాలలోనే ప్రతి రైతుకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమే అయినా,,,

అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా కాంటాలు మాత్రం ముందుకు సాగడం లేదని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలు కోకొల్లలుగా ఉన్నాయని, ఇప్పటివరకు 25 శాతం వడ్లైన కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నమోదు రిజిస్టర్ ను అనుసరించని సిబ్బంది,,**

రైతులు వరి కోయగానే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి వారి పేర్లను రిజిస్టర్ లో నమోదు చేసుకుంటారు. ఈ నమోదును బట్టి కాంటాలు జరగాలి, కానీ రిజిస్టర్ ను అనుసరించకుండా ఐకెపి, సొసైటీల నిర్వాహకులు మాత్రం చేతివాటం ప్రదర్శించి వెనకపోసిన వడ్లను ముందు కాంటాలు పెట్టడం, ముందు పోసిన వాటిని వెనుకకు పెట్టడం, చేతివాటంతో వారికి ఇష్టం వచ్చిన రైతు ఈ మాత్రమే ముందు కాంటాలు పెట్టడంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళనకు దిగుతున్నారు.ఇలాంటి చేష్టల వలన ప్రభుత్వానికి, అధికారులకు చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి చర్యలను వెంటనే అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

**లారీల కొరతతో మందకోడిగా కాంటాలు,,,**

కొనుగోలు కేంద్రాలలో అంతంత మాత్రంగా జరుగుతున్న కాంటాలు లారీలు రాకపోవడంతో కాంటాబెట్టిన బస్తాలు ఎక్కడికి అక్కడే మిగిలిపోతున్నాయి. దీనివల్ల కాంటాలు ఆలస్యం కావడంతో పాటు వర్షాలు ఉన్నాయనే వాతావరణ హెచ్చరికతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు రైతుల బాధలను అర్థం చేసుకొని లారీల కొరతను తీర్చి, కాంటాలు త్వరగా అయ్యేటట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు.

## ఐకెపి కేంద్రాలలో ధాన్యం నిలువలు త్వరత గతిన లోడింగ్ చేయాలి.....





### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి

మహబూబాబాద్ మే 14 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగాపురం ఐకెపి కేంద్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున లారీల ద్వారా ధాన్యం నిలవలను లోడింగ్ చేసి వెంటనే పంపించాలి అన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించాలన్నారు. ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని ఆ రోజే లోడింగ్ చేసి పంపించాలని అన్నారు. ఐకెపి కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడితే దాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, బానోతు లింగ్య, నాయక్,డి రమేష్,అనిల్, రైతులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ అవతారం ఎత్తిన కాంగ్రెస్ లీడర్లు..?





### పెద్ద సారు పేరు బదనం చేస్తున్న నేతలు..

నడికుడ మే 14 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలంలోని ఓ గ్రామంలో కాంగ్రెస్ లీడర్లు రేషన్ డీలర్ అవతారం ఎత్తి గత రెండు నెలలుగా రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయడం హవాక్కుగా ఉందని కాంగ్రెస్ లీడర్లు రేషన్ సరుకులు ఇవ్వడం ఏంటి రేషన్ బియ్యం పంపిణీలో కూడా నేతలు చేతిపటాన్ని ప్రదర్శిస్తారా. ! అంటూ ఆ గ్రామానికి చెందిన రేషన్ కార్డు లబ్ధిదారులు ముక్కున వేలేసుకుంటూ గుసగుసలాడుతున్నారు. ఆ గ్రామంలో రేషన్ డీలర్ ను కొన్ని అనివార్య కారణాలవల్ల రెవిన్యూ అధికారులు తొలగించడం జరిగింది. అతని స్థానంలో నడికుడ మండలంలోని చివరి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కు రెవిన్యూ అధికారులు ఇన్చార్జి బాధ్యతలు అప్ప చెప్పడం జరిగింది. కానీ ఇన్చార్జి రేషన్ డీలర్ రేషన్ సరుకులు ఇవ్వకుండా కాంగ్రెస్ లీడర్లు పెద్ద సార్ తో సంబంధిత రెవిన్యూ అధికారులకు చెప్పించుకుని ఆ గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ లీడర్లు రెండు నెలలుగా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయడం గ్రామస్తులు రేషన్ బియ్యం కాంగ్రెస్ లీడర్లు ఇస్తున్న రేషన్ షాపు వద్ద నుండి తెచ్చుకోవడం జరుగుచున్నది. గ్రామానికి చెందిన కొందరు రేషన్ కార్డు లబ్ధిదారులు వాపోతున్నారు. గ్రామ కాంగ్రెస్ లీడర్లు ఇన్చార్జి రేషన్ డీలర్ ను తన పని తాను చేయనీయకుండా ఆ గ్రామ కాంగ్రెస్ లీడర్లు రేషన్ డీలర్ల అవతారం ఎత్తారని పెద్ద సారు పేరు బదనం చేస్తున్నారని గ్రామస్తుల ఆ నోట ఈ నోట చర్చనీయాంశంగా చర్చలు జరుగుతున్నాయి. పూర్తి వివరాలతో మరో కథనంలో వేచి చూద్దాం. ..

# దరఖాస్తుదారుల సమస్య లు త్వరలోనే పరిష్కరిస్తాం...





### భూ సమస్యలపై త్వరలోనే నోటీసులు అందజేస్తాం..
### తహసిల్దార్ గుండాల నాగరాజు..

నడికుడ మే 14 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ఆర్ వో ఆర్ చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లా నడికుడ మండలాన్ని ఎంపిక చేయగా ఈనెల 5 -10 వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సూచన మేరకు పరకాల డివిజన్ ఇతర మండలంలో ఉన్న సిబ్బందిని తీసుకొని వారికి గ్రామసభలో రైతుల దరఖాస్తుల అన్నింటినీ కూడా విభాగాల వారిగా విభజించి నమూనాలను తయారు చేయడం జరిగిందని తదుపరి 6 బృందాలుగా వెళ్లి విచారణ చేసి విచారణ నివేదికను త్వరలోనే తహసిల్దార్ కార్యాలయంలో సమర్పిస్తారని రైతుల అప్లికేషన్ల పైన నోటీసులు తయారు చేస్తున్నామని మండల తహసిల్దార్ గుండాల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలోడిటి. సత్యనారాయణ,సర్వేయర్ లక్ష్మీప్రసన్న,సిస్టం ఆపరేటర్ శివ, జూనియర్ అసిస్టెంట్లు అంబి వనిత,ఎండి షమీమ్,సుహాసిని,శైలజ,వేణు,మణెమ్మ,ఈశ్వరి. చిన్ని, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలు పండ్లతోట పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలి

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు...



పరకాల రూరల్ మే 14 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం 10 గ్రామాల అన్నదాతలుమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సన్న/చిన్న కారు రైతులకు వ్యవసాయ అనుబంధమైన వ్యక్తిగత పనులు ప్రభుత్వ నిబంధనల మేరకు పండ్ల తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏపీఓ ఇందిర తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం కింద మామిడి, నిమ్మ, బత్తాయి, జీడిమామిడి, జామ, సీతాఫలము, సపోటా, ఆయిల్ ఫామ్, అల్లనేరడి, ఆపిల్ బేర్, దానిమ్మ, మునగ, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ వంటి తోటల పెంపకంతో పాటు గట్లపై అల్లనేరడి, కొబ్బరి, సితాఫల్, జామ, కరోడా వంటి పండ్ల మొక్కలు పెంచుకొనుటకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. విద్యుత్తు మరియు నీటి సౌకర్యం ఉన్న సన్న/ చిన్నకారు రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని మండల పరిషత్ కార్యాలయంలో గాని క్రింది తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కావలసిన పత్రాలు సన్నా చిన్నకారు ధ్రువీకరణ పత్రము, భూమి సంబంధిత డాక్యుమెంటు లేదా పట్టా పాస్ బుక్, ఉపాధికార్డు, గ్రామపంచాయతీ తీర్మానం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డ్ జతచేసి సమర్పించాలి. అదే విధంగా ఉపాధి హామీ పథకంలో పశువుల పాక నిర్మాణం, కోళ్ల షెడ్డు, మేకలు లేది గొర్రెల షెడ్డు, అజోలా గుంతలు, ఎరువు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు , , బయో గ్యాస్ ప్లాంటు మొదలైనవి కూడా ఉపాధి హామీ పథకంలో చేసుకోవచ్చును. దీనికిగాను ప్రతి లబ్ధిదారుడు క్రింద తెలిపిన డాక్యుమెంట్లు సమర్పించవలసి ఉంటుంది. సన్న /చిన్న కారు ధ్రువీకరణ పత్రము, నిర్మాణం చేపట్టు స్థల ధ్రువీకరణ పత్రము, ఉపాధికార్డు, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, పశు వైద్యాధికారిచే పశువులు, గొర్రెలు లేదా మేకలు కోళ్లు ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రము తో గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని, మండల పరిషత్ కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చు. అని తెలియజేశారు

### సి.సి.ఎమ్.టి-2025 మరియు సి.సి.ఎమ్.ఎన్-2025 పోర్టల్స్ ప్రారంభం




కాజీపేట ఎన్ఐటి వరంగల్ మే 14 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని వరంగల్ ఎన్ఐటి లో పీజీ అడ్మిషన్ల కోసంకౌన్సిలింగ్‌ను నిర్వహించనుంన్నది. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్ఐటి వరంగల్) ల్లో ఎంటెక్/ఎం. ఆర్/ఎం. ప్లాన్. కోర్సుల కేంద్రీకృత ప్రవేశాల కోసం (సీసీఎమ్ టి-2025) మరియు ఎమ్మెస్సీ/ఎమ్మెస్సీ (టెక్) కోర్సుల కోసం (సీసీఎమ్ఎన్-2025) నిర్వహణ బాధ్యతతో నియమించడమైనది. ఇది 2025-26 విద్యా సంవత్సరానికి వర్తిస్తుంది. ప్రస్తుత అడ్మిషన్ సంవత్సరానికి: సీసీఎమ్ టి-2025 లో మొత్తం 76 ప్రముఖ విద్యాసంస్థలు మరియు సీసీఎమ్ఎన్-2025 లో 32 సంస్థలు పాల్గొంటున్నాయి. వీటిలో 31 జాతీయ సాంకేతిక విద్యాసంస్థలు (ఎన్ఐటి.లు), జాతీయ ఎలక్ట్రానిక్స్ మరియు సమాచారం సాంకేతిక విద్యాసంస్థ (ఎన్.ఐ.ఇ.ఎల్.ఐ.టి), కొన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి.లు), కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన సాంకేతిక విద్యాసంస్థలు (సి.ఎఫ్.టి.ఐ లు), అలాగే కొన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐ.ఐ.ఎస్. ఇ.ఆర్ లు) ఉన్నాయి." మే 14 2025 ఉదయం ఈ రెండు కౌన్సిలింగ్‌ల కోసం అధికారిక పోర్టల్స్ ప్రారంభించబడ్డాయి : సి.సి.ఎమ్.టి పోర్టల్: https://ccmt.admissions.nic.in%. సి.సి.ఎమ్.ఎన్ పోర్టల్: https://ccmn.admissions.nic.in. అనే వెబ్ సైట్ లో దరఖాస్తు దారులు తమ నమోదు ప్రారంభించే ముందు, సంబంధిత పోర్టల్స్‌లో అందుబాటులో ఉన్న సంపూర్ణ సమాచారం బ్రోచర్‌లను జాగ్రత్తగా చదవాలని సూచించబడుతుంది. నమోదు గడువు 14 మే 2025 నుండి 4 జూన్ 2025 వరకు ఉంటుంది. అభ్యర్థుల అడిగే సందేహాలకు సహాయం చేయడానికి, ఎన్ఐటి వరంగల్ లో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. సందేహాల కోసం క్రింది ఇ-మెయిల్ చిరునామాలకు రాయవచ్చు: సి.సి.ఎమ్.టి-2025: ccmt2025helpdesk@nitw.ac.in%సి.సి.ఎమ్.ఎన్ -2025: ccmn2025helpdesk@nitw.ac.in%. దేశవ్యాప్తంగా ఉన్న అగ్ర శ్రేణి సాంకేతిక సంస్థలలో పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అర్హత గల అభ్యర్థులు ఈ కేంద్రీకృత అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని కోరుతున్నాము. మరిన్ని వివరాలకు పై పేర్కొన్న అధికారిక వెబ్‌సైట్లను సంప్రదించవచ్చు అని. చైర్మన్, సి.సి.ఎమ్.టి/సి.సి.ఎమ్.ఎన్ - 2025. డైరెక్టర్, జాతీయ సాంకేతిక విద్యాసంస్థ వరంగల్ ( ఎన్ ఐ టి వరంగల్) ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు.

### అక్రమంగా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు
### మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య.



కురవి మే 14,మేజర్ న్యూస్ (సూర్య):అక్రమంగా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య అన్నారు. జూన్ 6 న బక్రీద్ పండగ సందర్భంగా అక్రమంగా పశువుల రవాణా నివారణకు బుధవారం కురవి మండల కేంద్రము ప్రధాన రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద కురవి పోలీస్ వారి ఆధ్వర్యం లో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు . కార్యక్రమం లో కురవి ఎస్సై గంద్రాతి సతీష్, పి ఎస్సై కృష్ణ రెడ్డి, ఏ ఎస్సై వెంకన్న, హెచ్ సి జూనీమియా పి సి లు కాశీరం,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము





ఆత్మకూరు మే 14, మేజర్ న్యూస్ (సూర్య):ఉమ్మడి వరంగల్ జిల్లాలో అందాల పోటీల్లో పాల్గొనే యువతులు రామప్ప లక్నవరం వస్తుంటే అడ్డుకుంటారనే నెపంతో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులను నిర్భందించ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం అప్పుల కుంపట్లో రగిలిపోతుంటే కొన్ని వందల కోట్లు ఖర్చు భరించడం ఎంతవరకు సమంజసం ఆత్మకూరు మండలంలోని మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత ను నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నాం మహిళా మోర్చ శ్రీలతను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఉన్నారు

## పోగొట్టుకున్నసెల్ ఫోన్ అప్పగింత.




కురవి మే 14,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేతోల్ గ్రామానికి చెందిన బొమ్మర సంపత్ ఈ నెల ఒకటవ తారీఖున తన సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. అదేరోజు సి ఇ ఐ ఆర్ పోర్టల్ లో పిర్యాదు చేశాడు. కురవి పి ఎస్సై కృష్ణారెడ్డి పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అనతికాలం లోనే గుర్తించి బుధవారం బాధితుడు సంపత్ కు అప్పగించారు. కార్యక్రమం లో సి ఐ ఇ ఆర్ ఆపేరేటర్ జె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత వనం కూల్చిన వారి పై చర్యలు తీసుకోవాలి



### జీవనోపాధి పోయిందని గీత కార్మికుల ఆందోళన
### - బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

కమలాపూర్ మే 14 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామంలోని ఈత వనాన్ని కాంట్రాక్టర్ విచక్షణ రహితంగా కూల్చి వేసి గీతాకార్మికుల జీవనోపాధి పై దెబ్బకొట్టారు అని గీతా కార్మికులు విలపించారు. గూనిపర్తి శివారులోని మాటు కాలువ శుభ్రం చేసే పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కాలువకు ఇరుపక్కల ఉన్న వందలాది ఈత చెట్లను కూల్చి నేలమట్టం చేశారని వాపోతున్నారు. ఇవే చెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు జీవనోపాధి లేకుండా చేశారని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈత చెట్లను నరికి వేసి మాకు జీవనోపాధి లేకుండా చేసిన సదురు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గీతాకార్మికుల డిమాండ్ చేస్తున్నారు. హనుమకొండ జిల్లా అబ్కారీ అధికారులు స్పందించి వెంటనే చెట్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేపడుతామని గీత కార్మికులు హెచ్చరించారు.

# నూతన ఫర్టిలైజర్ షాపును ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మే 14 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో మాజీ సర్పంచ్ బత్తిని గోపాల్ కుమారుడు బత్తిని మదన్మోహన్ కు చెందిన నూతన ఫర్టిలైజర్ ను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు,పాలకుర్తి సోసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కమ్మగాని నాగన్న,జంపాల రాజు, జోగు గోపి,మామిండ్ల శోభన్ బాబు,లాకావత్ వెంకట్ నాయక్,కమ్మగాని వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మే 14 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కుటుంబాల్లో పలు వివాహాది శుభకార్యాలు బమ్మెర గ్రామానికి చెందిన కళ్లెం రాణి-పరుశరాములు గౌడ్ కుమారుడు రవి కిరణ్-సౌమ్య గౌడ్ వివాహం బృందవాన్ గార్డెన్ పాలకుర్తి,నూనవత్ పరమేష్-మానస వివాహం భోజ్య తండ,పెద్దవంగర మండలం కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన పనికెర కొమురయ్య యాదవ్ గారి కుమారుడు వివాహం బషారత్ గార్డెన్ లో జరిగాయి. ఈ వివాహ వేడుకలకి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన "మాజీ మంత్రి వర్యులు గౌ"శ్రీ" ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్,పాలకుర్తి మాజీ జెడ్పిటిసిపుస్కూరి శ్రీనివాస రావు,పాలకుర్తి మాజీ %వీరా% నల్ల నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్‌బొబ్బల అశోక్ రెడ్డి,పాలకుర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,దేవరుప్పుల మండల %దీ=చా% పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,కమ్మగాని నాగన్న,తాడేం రవి, వెంకట్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు యూత్,సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.
## -20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.
### -సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్.



కురవి మే 14,మేజర్ న్యూస్ (సూర్య ):నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి , కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని,డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బుధవారం కురవి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ద్వారా సాదించినటువంటి కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని విమర్శించారు.ఈ కోడ్ లు అమలయితే మనకు 12 గంటల పని విధానంతో పాటు, యూనియన్లు పెట్టుకునే హక్క, సమ్మె హక్కులు లేకుండా పోయాయని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, కరణం ముత్తయ్య, కంచం వీరన్న, రామచంద్రు, కొండ వెంకన్న, కట్ల కృష్ణయ్య, తోట వీరన్న, సంజీవ, నీలమ్మ, బూలి తదితరులు పాల్గొన్నారు.ఖ

## -దాడి కేసు లో నలుగురి పై కేసు నమోదు.
### -రిమాండుకు తరలించిన పోలీసులు

కురవి మే 14,మేజర్ న్యూస్ (సూర్య):దాడి కేసు లో నలుగురి పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27 న కురవి మండలం కంచర్లగూడెం గ్రామానికి చెందిన సిలివేరు అనిల్ తమకున్న భూవివాదం లో అదే రోజు రాత్రి అనిల్ సమీప బంధువులుశనిగచర్ల మురళి కృష్ణ అతని కుటుంబ సభ్యులు శనిగచర్ల ప్రవీన్ కుమార్, శనిగచర్ల వెంకన్న, శనిగచర్ల కలమ్మ లు అనిల్ ఇంటికి వెళ్ళి అతనిపై విచక్షణరహితంగా దాడి చేయడం తో తీవ్ర గాయాలు కాగా భాధితుని తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి బుధవారం నలుగురిని రిమాండ్ కి పంపడం జరిగిందని ఎస్సై తెలిపారు..

### ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



కమలాపూర్ మే 14 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రిటైర్డ్ టీచర్ పిల్లల నారాయణ ఒక లక్ష ఒక వెయ్యి 116 రూపాయలు (₹101,116) ఆలయ నిర్వహకులకు గ్రామస్తులు సమక్షంలోవిరాళంగా అందజేశారు. ఈ ఆలయంలో మే 19న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జరగనుండగా ఆ దేవుడే నారాయణ రూపంలో వచ్చి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. విరాళం అందజేసిన పిల్లల నారాయణను ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు, రిటైర్ టీచర్ నారాయణ,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాలకుర్తి రిజర్వాయర్ పనులను త్వరతగతిని పూర్తి చేయాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



పాలకుర్తి మే 14 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి, చెన్నూర్ పాలకుర్తి రిజర్వాయర్లను త్వరతగతిని పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పాలకుర్తి రిజర్వాయర్ వద్దకు వెళ్లి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రిజర్వాయర్లో మిగిలి ఉన్న బ్యాలెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే చిన్న చిన్న పనులను ముగించాలనే ఆదేశాలు ఎమ్మెల్యే గారు ఇచ్చారు.రాబోయే వర్షాలకు ముందు రిజర్వాయర్ పనులు పూర్తయితేనే, నీటి నిల్వలు సమర్ధంగా వినియోగించుకోవచ్చు. ప్రజలకు మేలు కలగాలంటే ఈ పనుల్లో నిర్లక్ష్యం అస్సలు ఉండకూడదు, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సమయంలో వారిని స్థానిక నాయకులు, ఇరిగేషన్ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు కూడా అనుసరించారు.నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల డి ఈ, శ్రీకాంత్ శర్మ,ఏ.ఈ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి,పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, బైరు భార్గవ్,మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,లావుద్య భాస్కర్ నాయక్, ఎండీ మదర్, గాదెపాక భాస్కర్, మాదాసు హరీష్,నలమాస రమేష్,కమ్మగాని నాగన్న, పన్నీరు వెంకన్న,మేడారపు సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం శ్రమించిన వారిని నిర్లక్ష్యం చేయదు.





### -ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్

కురవి మే 14,మేజర్ న్యూస్ (సూర్య): పార్టీ కోసం శ్రమించిన వారిని నిర్లక్ష్యం చేయదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం కురవి, సీరోల్ మండల కేంద్రాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమీక్షా సమావేశం నిర్వాహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పార్టీ పటిష్టత నాయకత్వ నిర్మాణం తదితర అంశాలపై జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్చందర్ రెడ్డి తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా పదేళ్లు పార్టీ కోసం నిరంతరం శ్రమించిన, ఇబ్బందులను నాయకులను అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారిని పదవుల్లో క్రమంగా ప్రోత్సహిస్తామని తెలిపారు.అనంతరం పీసీసీ అబ్జర్వర్లు పొట్ల నాగేశ్వరరావు, రవళి రెడ్డి మాట్లాడుతూ పార్టీ నిర్మాణమే ఈ సంవత్సరపు లక్ష్యం" అని అన్నారు గ్రామస్థాయి నుంచి పీసీసీ వరకు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.65 సంవత్సరాల లోపు నాయకులకే సంస్థాగత నిర్మాణ కమిటీల్లో అవకాశం లభిస్తుందని, ఇతర పార్టీల నుంచి వచ్చిన సమర్థులకు కూడా సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం బ్లాక్, గ్రామాధ్యక్ష స్థాయిలకు దరఖాస్తులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,కొండపల్లి కరుణాకర్ రెడ్డిలు పి ఏ సి ఎస్ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,మండల యూత్అధ్యక్షులు దడిగల శరత్, కురవి టౌన్ అధ్యక్షులు రాజేంద్ర నారాయణ జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

### పార్టీకి అంకితమై పనిచేసే వారు ముందుకు రావాలి
### సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని పిలుపు
### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల మే 14 మేజర్ న్యూస్ (సూర్య):బూతు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాలు మేరకు మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ లతో సమావేశం ఏర్పాటు చేసి నేడు మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్ లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించే ఈ సభకు జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లింగయ్య యాదవ్ సమక్షంలో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని నల్ల శ్రీరాములు కోరారు. క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని, సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణం ముఖ్యమన్నారు. క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం మని అందులో భాగంగానే కులగనను చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్యాడర్ కు గౌరవం ఉందని, పార్టీ జెండా పట్టి పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు. క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రూపు రాకీయాలతో పార్టీకి నష్టం చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. కష్టపడ్డా కార్యకర్తకే పార్టీ గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు మండల పార్టీ యూత్ అధ్యక్షులు పులిగిళ్ళ వెంకన్న ఎస్సీ ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ మహ్మద్ గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండు కృష్ణ రాంమ్ చంద్రు నాయక్ బోనగిరి యాకస్వామి ఓడపెల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేశ్ దావెర అనిల్ మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ దౌపాటి నర్సయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య వంగ దశరథ ఓడపల్లి పుల్లయ్య నీలారపు వెంకన్న ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్ గుగులోతు రాజేందర్ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు యూత్ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి



కాటారం, మే 14, మేజర్ సూర్య న్యూస్: సిఈఐఆర్ పోర్టల్ ను సద్వినిగం చేసుకోవాలని కాటారం ఎస్ఐ 2 ఆకుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం చోరీకి గురైన పోగొట్టుకున్న మూడు సెల్ ఫోన్ లను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్లను పోగొట్టుకున్న దొంగతనాన్ని గురైన అట్టి ఫోన్ వివరాలను సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఫోన్ పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అన్నారు. అలాంటి వస్తువులను తమ దగ్గర ఉండటం వలన నేరమని ఎస్ఐ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ గీత రాథోడ్, కానిస్టేబుల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్ళికి ఆర్థిక సహాయం



గీసుకొండ మే14 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన కోల వేణు - శారద దంపతుల చిన్న కూతురు అశ్విని పెళ్లి ఖర్చుల సహాయార్థం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళ పాటి లక్ష్మీనారాయణ - గీత దంపతులు రూ.5వేల ఆర్థికసహాయాన్ని పంపించగా గీసుకొండ సామాజిక సేవా బృందం కన్వీనర్ కర్ణకంటి రాంమూర్తి అట్టి నగదును పెళ్లి కూతురు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోల కృష్ణమూర్తి,శోభ, సుజాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని మ్యాక్ సొసైటీకి ఇచ్చిన ఇసుక రీచ్ రద్దు చేయాలి



మంగపేట, మే 14, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని వాడగూడెంలో గల అర్హత లేని మ్యాక్ సొసైటీకి అధికారులు ఇచ్చిన ఇసుక క్వారీ నిర్వహణ బాధ్యతలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బుధవారం పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం సభ్యులు పలువురు ఏటూరునాగారం ఐటీడీఏ పీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వాడగూడెం పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక సొసైటీ సంఘంకు పిసా గ్రామ సభలో అడిట్ లేదనే కారణం చూపించి 25 మంది ఉన్న మ్యాక్ సొసైటీకి అధికారులు ఆమోదం తెలిపారని అన్నారు. వెంటనే మ్యాక్ సొసైటీకి ఇచ్చిన రెండు రీచ్ లను రద్దు చేసి, పీసా గ్రామ సభను నిర్వహించాలని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక సొసైటీ సభ్యులు వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మడి సతీష్ మరియు పాల్గొన్నారు.



## పలు వివాహాలకు హాజరైన ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, మే 14(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని పానిష్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూసోత్ భూమిక- ప్రవీణ్ నాయక్, కొండూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకటయ్య కుమారుడు లింగాల అఖిల్ - కల్యాణి ల వివాహ వేడుకలో దంపతుల వివాహ వేడుకలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,భూక్యా సమ్మయ్య,కుంట రమేష్,ఎండీ నయీమ్ వనజారాణి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో దళిత ఎంపీ కి అవమానం: జక్కు శ్రావణ్



కాటారం, మే 14, మేజర్ సూర్య న్యూస్: కాళేశ్వరం సరస్వతి పుష్కరాల స్వాగత తోరణం ఫ్లెక్సీలో దళిత ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఫోటో పెట్టకపోవడం దళిత జాతిని అవమానపరిచేలా ఉందని బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవదాయ శాఖ అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో పెట్టకపోవడం బాధాకరమని , దళిత జాతిని అవమానపరచడమేనని అన్నారు. ఫ్లెక్సీలో ప్రోటోకాల్ పాటించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంత నాయకులు దళిత జాతి సంతతిని చిన్న చూపుతో చూస్తున్నారని, అందుకే దళిత నాయకుడైన గడ్డం వంశీ ఫోటోను తొలగించారని విమర్శించారు, ప్రోటోకాల్ పాటించాలని లేనియెడల దళితుల నాయకుడు గడ్డం వంశీ కోసం పార్టీలకు అతీతంగా పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



గణపురం రూరల్ మే 14 మేజర్ న్యూస్ సూర్య: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుసంధానంతో వీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ బుర్ర సాగర్. కే రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు ఆవశ్యకతను బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, డిజిటల్ ఫ్రాడ్స్ సైబర్ క్రైమ్స్ పై క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలన్నారు. ఆ డబ్బులు సంవత్సరానికి ఒకసారి కట్ అవుతున్నాయో. చూసుకోవాలన్నారు. ముందుగా ఎవరు నామిని ఉన్నారో బ్యాంక్ వెళ్లి చూసుకోవాలన్నారు. అంతేకాక సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయో సెల్ ఫోన్ ద్వారా ఇష్టం ఉన్న మెసేజ్ లు క్లిక్ చేస్తే ఎంత నష్టం జరుగుతుందో ఈ సందర్భంగా వివరించారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి,మే14(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొల్లపల్లి పురుషోత్తం కూతురు శిరీష - హరీష్ వివాహ వేడుకలో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుధాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



గణపురం రూరల్ మే 14 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా పస్రా గ్రామంలో కొండ్రెడి చెన్నారెడ్డి గార్డెన్స్ లో గణపురం మాజీ ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్ సోదరుడు పోతర్ల రవీందర్ యాదవ్ గ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులు.సాయి కిరణ్ యాదవ్ భవానిలను బుధవారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్,మార్క సాయి గౌడ్, వాజిత్,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



మల్హార్ మే 14 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి తల్లి దొండపాటి లక్ష్మి ఇటివల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకుని మంథని నియోజకవర్గం మల్హార్ మండలం నాచరం గ్రామనికి వెళ్లి వారి కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం పరామర్శించారు ఈ కార్యక్రమాంలో భూపాలపల్లి పట్టణ బిఅర్ఎస్ అధ్యక్షులు కటకం జనార్దన్, కెటిఆర్ సేన నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు ,జిల్లా నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు ,పట్టణ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు ,గండ్ర యువసేన జిల్లా నాయకులు శ్రీకాంత్ పటెల్ తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికి మాత్రమే.. మనస్సుకు కాదు

### దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు
### వేయడానికే రెట్రో ఫి టెడ్ మోటార్
### వాహనాలు పంపిణీ చేసిన
### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి
### సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి మే 14 (మేజర్ న్యూస్): వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి కె. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 6 దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అందొాచౌదుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి



సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న



రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట మే 14 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని అలాగే ప్రతిపక్షాలు చేసే కుట్రలను, అబద్ధాలను తిప్పికొడుతూ ప్రజలకు పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు కృషి చేయాలని సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. బుధవారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పుట్ట తిరుపతిల ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని మండలాల కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్, ప్రమాదబీమా రూ.3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చేతుల మీదే అర్దం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష పార్టీలు ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన వాటిని తిప్పికొడుతూ ప్రజలకు అర్థమయ్యేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వం పై వస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పార్టీ అని ప్రజా సంక్షేమం కోసం ఎల్లవేళల కృషి చేస్తున్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరము పాటుపడే ప్రభుత్వం ఏదైనా ఉందంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండడంతో ప్రతిపక్ష పార్టీలు కపటకుటిలా ప్రయత్నాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు యాసింగి పంటల ధాన్యయం సేకరించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ఆఖరి గింజ వరకు రైతులకు



మద్దతు ధర దొడ్డ రకం ధాన్యంం కు రూ.2300, సన్నన రకం ధాన్యానికి రూ. 2330 రఅందిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సన్న రకం ధాన్యం కు ప్రత్యేకంగా రూ.500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలి అని పార్టీ కోసం కష్టపడ్డ సోషల్ మీడియా వారియర్స్ కి ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగిన ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందని అన్నారు. సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ మస్తాక్ నేహాల్. నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ పుట్ట తిరుపతి. మండల డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, మే 12, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గారేపల్లి లో చకినాల సారయ్య పుత్రిక నవ్య- వివేక్ వివాహం, బిఎల్ఎం గార్డెన్ లో అనన్య- యశ్వంత్ వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేను చూసి కార్యకర్తలు తమ నాయకుడు పిలవగానే హాజరవ్వడంతో కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోజక్కు రాకేష్, మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, వెంకటేశ్వరరావు, లక్ష్మీ చౌదరి, దుర్గారావు, కొండ గొర్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వివాహిత మృతదేహంగా లభ్యం





వెంకటాపురం నూగూరు, మే 14 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శివాలయం బజార్ కు చెంది న పానెం పద్మావతి వయస్సు 42 అనే వివాహిత ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు బుధవారంతెల్లవారుజామున సుమారు 04:00- 05:00 గంటల సమయంలో నిద్రలేచిన తర్వాత బహిర్భూమి కొరకు తన ఇంటి వెనక సమీపంలో ఉన్న కంకల వాగు ఒడ్డుకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగు నీటిలో పడి చనిపోయినట్లు మృతురాలి తండ్రి అయిన దర్ర సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

## భూమాత రైతు సమైక్య సంఘం జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా చంద్రమౌళి



జఫర్ గడ్, మే 14 మేజర్ న్యూస్ సూర్య: భూమాత రైతు సమైక్య సంఘం జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా జఫర్గఢ్ మండలం కేంద్రంలోని వడ్డేగూడానికి చెందిన గంధం చంద్రమౌళి ని నియ మించినట్లు జిల్లా అధ్యక్షులు బొజ్జ సమ్మయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన వైస్ ప్రెసిడెంట్ గంధం చంద్రమౌళి మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తానని అన్నారు. తనను వైస్ ప్రెసిడెంట్ నియమించిన జిల్లా అధ్యక్షులు సమ్మయ్య యాదవ్ కు సహకరించిన జిల్లా మండల నాయకులకు కార్యకర్తలకు సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# రామప్ప ఆలయం తిలకించి ప్రపంచ సుందరిమణులు ఫిదా...



వెంకటాపూర్(రామప్ప) మే 14 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన రామప్ప ఆలయాన్ని బుధవారం సాయంత్రం ప్రపంచ సుందరీమణులు సందర్శించారు.ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ దినకర ఎస్పీ శబరీష్ ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి రామప్ప ఆలయానికి 35 మంది ప్రపంచ సుందరిమణులు ప్రత్యేక బస్సుల్లో వచ్చారు. భారతీయ సంస్కృతికి ప్రతీకగా చీరలు ధరించి నుదుట కుంకుమతో వచ్చారు. సుందరిమణులు చీర కట్టుతో సందడి చేశారు. రామప్ప ఆలయ చెంత ముద్దుగుమ్మలు ముచ్చటగా సేద తీరారు. ఇక్కడి ప్రజలు అధికారులు సుందరి మనలను వింతగా తిలకించారు. కూచిపూడి, పేరిణి నాట్యం, గిరిజన



నాట్య ప్రదర్శనలతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం రామప్పలయంలోకి వెళ్లిన సుందరిమణుల ఆలయ అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆలయంలో దాదాపు రెండు గంటల పాటు ఉన్నారు. ఇటు ఓరుగల్లు, అటు రామప్పలో చారిత్మక నేపథ్యం, కట్టడాలు, నిర్మాణశైలి, కాకతీయుల పాలన,గొలుసు కట్టు చెరువుల నిర్మాణం తదితర విషయాలు తెలుసుకున్నారు. ఆలయ చరిత్రను తెలుసుకొని శిల్పకలను స్వయంగా తిలకించారు. ఆలయ చరిత్ర శిల్పకలను చూసి తన్మయత్నం చెందారు. రామప్ప చెంత మిస్ వరల్ పోటీ దారులు అబ్బురపడ్డారూ. ప్రభుత్వ ఆతిథ్యం అధికారుల సహకారం పై, ప్రశంసలు కురిపించారు. రామప్ప ఆలయ ఆవరణలో మ్యూజిక్ సింఫనీ. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పేరిణి శివతాండవంతో పాటు పలు నృత్య ప్రదర్శనలు కళాకారులు అద్భుతంగా నిర్వహించారు. ఆలయంలో సుందరి మనులతో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడారు.

**ఆలయంలో శిల్పకళను చూసి తన్మయత్వం**

**భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా**

**చీరలు ధరించి నుదుట కుంకుమ బొట్టుతో సందడి**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



వారితో కలిసి ఫోటోషూట్ లో పాల్గొన్నారు. మంత్రి వారికి ఆత్మీయంగా శిఖండి ఇచ్చారు. రామప్ప ఆలయ విశిష్టతను టూరిజం గైడ్లు. వివరించారు.రామప్ప ఆలయంలో ప్రపంచ సుందరిమణులు సాంప్రదాయ పూజల్లో పాల్గొన్నారు ఆలయం అంతటినీ కలియతిరి గారు. ఫోటోలు దిగారు సెల్ఫీలు తీసుకున్నారు. ఆలయ చరిత్ర శిల్పకలను చూసి మంత్రముగ్ధులయ్యారు. వరంగల్, ములుగు జిల్లాల్లో ఇవాళ మీరు చూసింది కొంచెమే. ఇక్కడ చూడాల్సిన, తెలుసుకోవాల్సిన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయనీ ములుగు కలెక్టర్ దివాకర వారికి వివరించారు. రామప్పలో ప్రముఖ కూచిపూడి కళాకారిణి, నృత్య గురువు అలేఖ్య పుంజాల బృందంచేత రాణీ రుద్రమ దేవి ఆహార్యం, పరాక్రమంపై ప్రత్యేక ప్రదర్శన ఆకట్టుకుంది. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు మంత్రి సురేఖ ఆశాంతం తిలకించారు. ప్రపంచ సుందరిమానులకు మంత్రి బహుమతుల అందజేశారు. నృత్య ప్రదర్శన తిలకించిన మిస్ వరల్ పోటీ దారులు మంత్రముగ్ధులయ్యారు. నృత్య ప్రదర్శనలు సంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన సుందరిమణులు కితాబు ఇచ్చారు. రామప్ప ఆలయ చరిత్ర ప్రాముఖ్యత సుందరిమణులు రాకతో ఇక మరింత విశ్వవ్యాప్తమైంది.











